సండ్ర గెలుపు కోసం కుటుంబ సభ్యుల ప్రచారం

సత్తుపల్లి టౌన్: మహిళలకు బొట్టుపెట్టి ప్రచారం చేస్తున్న సండ్ర సతీమణి మహాలక్ష్మి, తల్లాడ: పినపాకలో ప్రచారం చేస్తున్న సండ్ర కుమారులు సండ్ర భార్గవ్, తేజ

సత్తుపల్లి టౌన్, నవంబర్ 11: సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య గెలుపు కోసం కుటుంబసభ్యులు ప్రచారానికి శ్రీకారం చుట్టారు. సండ్ర సతీమణి మహాలక్ష్మి శనివారం పట్టణంలోని 20వ వార్డులో ఇంటింటా ప్రచారం చేశారు. మూడు సార్లు సత్తుపల్లి ప్రజలు తన భర్తను ఆదరించారని తిరిగి నాల్గోవసారి అదరించాలని ఇంటింటికెళ్లి మహిళలకు బొట్టు పెట్టి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. సండ్ర తనయులు తేజ, భార్గవ్ పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ సత్తుపల్లి ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన తన తండ్రి సండ్ర వెంకటవీరయ్యను తిరిగి గెలిపించాలని కోరుతున్నారు. బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ తిరిగి అధికారంలోకి వస్తే చేయబోయే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన మేనిఫెస్టో కరపత్రాలను పంచుతూ ప్రచారం చేస్తున్నారు. సండ్ర సతీమణి మహాలక్ష్మి వెంట కోఆప్షన్ సభ్యుడు రూత్ క్రిస్టియానా, కౌన్సిలర్లు చాంద్‌పాషా, నడ్డి ఆనందరావు, తడికమళ్ల ప్రకాశ్‌రావు, పట్టణ అధ్యక్షుడు రఫీ, కార్యదర్శి మల్లూరు అంకమరాజు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పినపాక గ్రామంలో..

తల్లాడ, నవంబర్11: మండలంలోని పినపాక గ్రామంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కుమారులు సండ్ర భార్గవ్, సండ్ర తేజ శనివారం ప్రచారం నిర్వహించారు. తొలుత గ్రామంలోని శ్రీసత్యనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో తిరుగుతూ తమ తండ్రి సండ్ర వెంకటవీరయ్యను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. భార్గవ్, తేజలకు మహిళలు బొట్టు పెట్టి, హారతి ఇచ్చి శాలువాలతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్తుపల్లి ఎమ్మెల్యేగా మూడు పర్యాయాలు సండ్రను గెలిపించారని, నియోజకవర్గంలో నిత్యం మీతోనే మీ మధ్యలోనే ఉంటూ ఎవరు పిలిచినా పలికే వ్యక్తి మా నాన్న అని అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపించారన్నారు.

వేంసూరు: బీరాపల్లి రామాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సండ్ర కుమారులు భార్గవ్, తేజ

30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి సండ్ర వెంకటవీరయ్యను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు దూపాటి నరేశ్‌రాజు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు శీలం శ్రీనివాసరెడ్డి, యూత్ ప్రధాన కార్యదర్శి కాంపాటి శశికుమార్, మండల ప్రచార కార్యదర్శి పమ్మి కృష్ణారావు, సొసైటీ డైరెక్టర్ కాంపాటి జమలయ్య, వెంకటాపురం గ్రామశాఖ అధ్యక్షుడు నెలవెల్లి నరిసంహారావు, వికలాంగుల మండల అధ్యక్షుడు మోదుగు కృష్ణ, నాయకులు మోదుగు ఆశీర్వాదం, తాళ్లూరి నరసింహా, వజ్రాల కృష్ణారెడ్డి, రమేశ్‌రెడ్డి, సత్యంరెడ్డి, ఎక్కిరాల లక్ష్మి, సంఘసాని శ్రీను, గుడిబండ్ల మహేశ్, గుండ్ల సురేశ్, షేక్ తాజు, ఎక్కిరాల నాగేశ్వరరావు, ఎస్‌కే జానీ, మౌలాలి, ఏరువ బాబు, మస్తాన్, రమేశ్, మోహిని పాల్గొన్నారు.

బీరాపల్లి గ్రామంలో..

వేంసూరు, నవంబర్11: సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య కుమారులు సండ్ర భార్గవ్, సండ్ర తేజ మండలంలోని బీరాపల్లిలో ప్రచారం నిర్వహించారు. తొలుత రామాలయంలో సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుపై ఓటు వేసి తమ తండ్రి సండ్ర వెంకటవీరయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వానికి ప్రతిఒక్క దళిత కుటుంబం అండగా నిలబడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు, నాయకులు కిన్నెర రత్నకుమార్, ఆరెంపుల వెంకటేశ్వరరావు, కిన్నెర రాము, మరాఠీ రాములు, కిన్నెర వెంకటరమణ, పింగళి నరేశ్, కోటమర్తి జ్ఞానమల్లేశ్వరరావు, యేహాను, సతీశ్, కోట వెంకటేశ్వరరావు, కే రవి, నాగరాజు, శివ, విశ్వనాథం, రవీంద్ర, విజయ్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చండ్రుపట్లలో..

కల్లూరు, నవంబర్ 11: బీఆర్ఎస్ గడపగడపకూ ప్రచారంలో భాగంగా మండలంలోని చండ్రుపట్ల గ్రామంలోని బీసీ కాలనీ ఏరియాలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి నిరంతరం సాగాలంటే ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్యను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ గొల్లమందల ప్రసాద్, నాయకులు శ్రీనివాసరావు, వల్లభనేని రవికుమార్, దొడ్డబెని రవి, థామస్, కొమ్మినేని రామారావు, నెల్లూరు రామకృష్ణ, గోసు రమణయ్య, తన్నీరు ఫ్రెండ్, రామారావు, బూసి పుల్లయ్య, శ్రీనివాసరావు, నెల్లూరు శ్రీనివాసరావు, సుధాకర్, పరిగడుపు సూరయ్య, పోతురాజు వెంకటకృష్ణ, ఇనపనూరు అంజారావు, జినుగు సురేశ్ పాల్గొన్నారు.

కల్లూరు: చండ్రుపట్ల బీసీ కాలనీలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పరుగు పందెంలో సత్తుపల్లి వాసికి కాంస్య పతకం

కొమ్ము ప్రణీత

సత్తుపల్లి రూరల్, నవంబర్ 11: తమిళనాడులోని కోయంబత్తూర్ నెహ్రూ స్టేడియంలో 38వ జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్-2023లో జరిగిన 600 మీటర్ల పరుగుపందెంలో సత్తుపల్లి వాసికి కాంస్య పతకం దక్కింది. పట్టణంలోని గాంధీనగర్‌కు రోడ్‌నెంబర్ 6కు చెందిన కొమ్ము గురవయ్య సల్మా దంపతుల కుమార్తె కొము ప్రణీత ఈ పరుగు పోటీలో 1.38.55 సెకన్లలో మూడోవ స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని సాధించి తమిళనాడులో తెలంగాణ కీర్తిని చాటిచెప్పింది. హన్మకొండలో జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ సారంగపాణి వద్ద శిక్షణ తీసుకుంటూ గత నెలలో జరిగిన సౌత్ జోన్ నేషనల్ చాంపియన్ షిప్‌లో 600 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకాన్ని కూడా సాధించింది.

'మా ఓటు మీకే'

పెనుబల్లి, నవంబర్11: మండలంలోని పాతాకారాయిగూడెం గ్రామానికి శనివారం వచ్చిన సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను చూసిన ఓ దివ్యాంగుడు సండ్ర వద్దకు వచ్చి మా ఓటు మీకే నంటూ తెలిపాడు. ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాంగులకు అండగా నిలిచి రూ.4 వేలు పెన్షన్ అందజేశారని మాకు చాలా సంతోషంగా ఉందన్నారు. మాకు అండగా నిలిచిన సీఎం కేసీఆర్‌కు, ఎమ్మెల్యే సండ్రకు ఎల్లప్పుడు రుణపడి ఉంటామన్నారు. స్పందించిన ఎమ్మెల్యే సండ్ర వికలాంగుడిని అప్యాయంగా పలకరించి రానున్న రోజుల్లో వికలాంగులకు మరింత మేలు చేకూరనుందన్నారు.

అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

అబుల్ కలాం చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు,విద్యార్థులు

సత్తుపల్లి టౌన్, నవంబర్ 11: జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎస్ఎంసీ కమిటీ తల్లిదండ్రుల ఆధ్వర్యంలో శనివారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎం చిత్తలూరి ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యా దినోత్సవంగా వేడుకలు ప్రతి ఏడాది నిర్వహిస్తుందని మొదటి కేంద్ర విద్యాశాఖామంత్రిగా ఉండి యూనివర్సిటీ గ్రాండ్స్ కమిషన్ కరగ్‌పూర్ ఐటీఐ తదితర సంస్థలను ఆయన హయాంలో స్థాపించారన్నారు. అనంతరం జేవీఆర్ డిగ్రీ కళాశాలలో క్రికెట్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ షేక్ ముబీనా, మండల రిసోర్స్ పర్సన్ హరికిరణ్, ఏసురత్నం, ఉపాధ్యాయులు పెద్దబోయిన పవన్, నర్సింహారావు, లాల్ అహ్మద్, అజయ్, ఎస్ఎంసీ సభ్యులు అబ్దుల్లా, షుకూర్, రహమాన్, అనీషా, అస్మా పాల్గొన్నారు.

ఓటు వినియోగంపై అవగాహన

కల్లూరు, నవంబర్ 11: ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్సై రఘు, ఎంపీడీవో రవికుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని రిలయన్స్ ట్రెండ్స్ వద్ద సెల్ఫీ పాయింట్ వద్ద ఓటర్లకు ఓటుపై అవగాహన కల్పించారు. ఎందుకు పట్టణంలో శనివారం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎల్ ఈవో, కార్యదర్శి పాల్గొన్నారు.

డెంగీతో చిన్నారి మృతి

కోట వైశాలి

సత్తుపల్లి టౌన్, నవంబర్ 11: పట్టణంలోని ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన కోట అశోక్‌రాజా కుమార్తె కోట వైశాలి (5) డెంగ్యూ జ్వరంతో శుక్రవారం రాత్రి మృతి చెందింది. చిన్నారికి డెంగీ సోకడంతో సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిర్వహిస్తుండగా పరిస్థితి విషమించడంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ కూడా పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందింది. చిన్నారి మృతి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్ కుటుంబసభ్యులను ఓదార్చి సానుభూతి తెలిపారు.

పురుగుమందు తాగి విద్యార్థి ఆత్మహత్య

పెనుబల్లి, నవంబర్11: పురుగుమందు తాగి విద్యార్థి తృహత్య చేసుకున్న ఘటన మండలంలోని టేకులపల్లి గ్రామంలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. టేకులపల్లి గ్రామానికి చెందిన చిలక లక్ష్మయ్య కుమారుడు చిలక శివకృష్ణ 7వ తరగతి వరకు చదివి ఖాళీగా తిరుగుతున్నాడు. బడికి వెళ్లమని శివకృష్ణ తల్లిదండ్రులు మందలించడంతో మనస్థాపం చెంది శివకృష్ణ శుక్రవారం రాత్రి పురుగుమందు తాగి ఇంటి ముందు వాంతులు చేసుకున్నాడు. గమనించి కుటుంబసభ్యులు పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారరు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతిచెందాడు. మృతుడి తండ్రి లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు ఎస్సై సూరజ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బీసీలను గుర్తించని కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలి

తల్లాడ, నవంబర్11: బీసీలను గుర్తించని కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు త్వరలో జరుగనున్న ఎన్నికల్లో బీసీలందరూ ఏకమై బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ సత్తుపల్లి నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షుడు కోడూరి వీరకృష్ణ పిలుపునిచ్చారు. శనివారం తల్లాడలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో 50 శాతంకు పైగా ఉన్న బీసీలను ఇప్పటి వరకు పాలించిన ప్రభుత్వాలు సరైన గుర్తింపు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందడంలో బీసీలు అన్ని రంగాల్లో వెనుబడి పోయారన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు హయాంలో మేలు జరిగిందని, ఆ తర్వాత ప్రస్తుత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో బీసీలు అన్ని రంగాల్లో ముందున్నారన్నారు. సీఎం కేసీఆర్ బీసీలకు పదవులతో పాటు పలురంగాల్లో సముచిత స్థానం కల్పించాలని తెలిపారు. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య బీసీలను గుర్తించి అనేక పదవులను, పథకాలను అధిక మొత్తంలో అందించారన్నారు. ఈ ఎన్నికల్లో బీసీలందరూ ఏకమై కారు గుర్తుకు ఓట్లు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

పలువురికి నివాళి అర్పించిన ఎమ్మెల్యే సండ్ర

పెనుబల్లిలో నాగరత్నం చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న సండ్ర, తల్లాడలో విశ్వనాథం మృతదేహం వద్ద..

పెనుబల్లి, నవంబర్11: మండలంలో పలు కుటుంబాలను ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య శనివారం పరామర్శించారు. మండలంలోని గణేషున్‌పాడు ఎంపీటీసీ రావూరి రత్నకుమారి మామయ్య రావూరి నాగరత్నం ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పెనుబల్లి ఎస్సీకాలనీకు చెందిన ప్రాణం భాగ్య మ్మ శనివారం మృతిచెందడంతో ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబసభ్యులకు సంతాప, సానుభూతి వ్యక్తం చేశారు. నివాళి అర్పించిన వారిలో జడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, సర్పంచ్ గోదా చెన్నారావు, మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, నాయకులు లగడపాటి శ్రీనివాసరావు, కేశవులు, కోటగిరి సుధాకర్‌బాబు, తేజావత్ తావునాయక్ ఉన్నారు.

విశ్వనాథంకు సండ్ర నివాళి

తల్లాడ, నవంబర్11: తల్లాడ పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, తల్లాడ మాజీ సర్పంచ్ నేరేళ్ల విశ్వనాథం అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య శనివారం విశ్వనాథం భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, వైరా మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ దూపాటి భద్రరాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల, పట్టణ కన్వీనర్లు దుగ్గిదేవర వెంకట్‌లాల్, గుండ్ల నాగయ్య, పట్టణ అధ్యక్షుడు జీవీఆర్, ఉపసర్పంచ్ గుండ్ల వెంకటి, నాయకులు మేడిశెట్టి నాగన్న, కేతేపల్లి భాస్కర్‌రావు ఉన్నారు.